క్లుప్తంగా

ఎస్సై చొరవతో రోడ్డుకు మరమ్మతు



నెక్కొండ : గుంతలమయంగా మారిన రోడ్డును ఎస్సై మహేందర్ చొరవ తీసుకుని మరమ్మతు చేయించారు. వివరాలిలా.. మండలంలోని నెక్కొండ–గుండ్రపల్లి (గుండ్రపల్లి చెరువు కట్ట) ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతుండడంతోపాటు ప్రమాదాలకు నెలవుగా మారింది. వాహనాదారులు, ప్రజల ఇబ్బందులను గమనించి ఎస్సై మహేందర్ రోడ్డు మరమ్మతుకు చొరవ చూపారు. ఆదివారం నాడు టిప్పర్లతో కంకర, సిమెంట్ మిశ్రమాన్ని తెప్పించి గుంతలకు మరమ్మతు చేయించారు. పనులను ఆయన ప్రత్యక్షంగా పర్యవేక్షించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఫౌండేషన్ సేవల్లో భాగస్వాములు కావాలి



చెన్నారావుపేట : బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ చేపడుతున్న సేవల్లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న భాగస్వాములు కావాలని వ్యవస్థాపకుడు పులి దేవేందర్ ఆకాంక్షించారు. ఆయన ఆధ్వర్యంలోని బృందం మల్లన్నను హైదరాబాద్‌లోని క్యూ న్యూస్ కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మల్లన్నతో దేవేందర్ మాట్లాడారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకే కాకుండా విద్యలో వెనుకబడిన వారికి, ఆపదలో ఉన్న వారికి తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు. ఫౌండేషన్ చేపట్టే సేవల్లో పాలుపంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పోతుకంటి కిషన్‌గౌడ్, అబ్దుల్లా, రాచర్ల శ్రీనివాస్, భాస్కర్, మధు, బోనాల రమేశ్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



సంగెం : గీసుకొండ మండలంలోని ఊకల్ నాగ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు, జ్యోతిష్య ప్రావీణ్య డాక్టర్ సముద్రాల సుదర్శనాచార్యులును వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్–3 ఆధ్వర్యంలో తొర్రూరులో ఆదివారం నిర్వహించిన పొద్దుటూరి అవార్డ్స్ కార్యక్రమంలో చైర్మన్ పొద్దుటూరి గౌరీశంకర్ గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అద్భుతమైన జ్యోతిష్య హస్త సాముద్రిక శాస్త్ర నైపుణ్యం కలిగిన సుదర్శనాచార్యులు అభినందనీయులని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు ఇరుకుల్ల రామకృష్ణ, ప్రముఖ వైద్యులు డాక్టర్ జ్ఞానేశ్వర్, గార్లపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ముగ్దుంపురం గ్రామ శివారులోని హెచ్‌పీ వినాయక ఫిల్లింగ్ స్టేషన్‌లో ఫిల్లింగ్, స్పినింగ్ కాంటెస్ట్‌లో విజేతలుగా నిలిచిన వారికి నిర్వాహకులు ఆదివారం బహుమతులు అందజేశారు. తొలుత నిర్వాహకులు డ్రా తీశారు. ఈ సందర్భంగా నెక్కొండకు చెందిన కొంగర నవీన్, భోజేర్వుకు చెందిన తేజావత్ సుధీర్, పాపయ్యపేటకు చెందిన బోడ భద్రు, దుగ్గొండికి చెందిన దుంపేటి రాజు బహుమతులు అందుకున్నారు.

తోడ్పాటు

రాయపర్తి : మండలంలోని కాట్రపల్లికి చెందిన గాదరి యాకయ్య, కేశవాపురం గ్రామానికి చెందిన చిలుముల సోమయ్య కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన తోడ్పాటు అందించింది. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి బాధిత కుటుంబాలకు బియ్యం, వంటనూనె అందజేశారు. అనంతరం గోడ కూలి నడుము విరిగి ఇబ్బంది పడుతున్న కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. పేదలకు అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమాల్లో ఫౌండేషన్ ప్రతినిధులు లేతాకుల మధుకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, ఐరెడ్డి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, వల్లపు సుధాకర్, మొగిలి, పున్నమయ్య, మల్లయ్య, రమేశ్, బాల్‌నాయక్, శ్రీను, స్వామి, భాస్కర్, యాకయ్య పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

నర్సంపేట : ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 1500 మీటర్ల పరుగు విభాగంలో పట్టణంలోని మినీ స్టేడియం అథ్లెటిక్స్ క్రీడాకారుడు సబావత్ సంజీవ గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా సంజీవను తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ కమిటీ కన్వీనర్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు కోచ్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి ఈసాల లక్ష్మయ్య ఆదివారం అభినందించారు. అనంతరం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. యువత క్రీడల్లో ఆసక్తి పెంచుకుని రాణించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా యువజన,



నర్సంపేట : మాట్లాడుతున్న శ్రీనివాస్ గౌడ్

క్రీడల అధికారి సత్యవాణి, స్టేడియం కబడ్డీ ఇన్‌చార్జ్ కోచ్ యాట రవికుమార్, రెజ్లింగ్ ఇన్‌చార్జ్ కోచ్ సిరిపురపు మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్చరీలో..

పర్వతగిరి : మండలంలోని కల్లెడ ఆర్‌డీఎఫ్ ఆర్చరీ అకాడమీ నుంచి 8 మంది విద్యార్థులు ఆర్చరీ పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జనార్ధన్, రాజు, కోచ్ రేణు



పర్వతగిరి : విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

మండల్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ప్రసన్న, అశ్విత్, చరణ్, వినయ్, త్రినయని, శ్రీకాంత్, సందీప్, అరవింద్‌లను కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ జనార్దన్ మాట్లాడారు. విద్యార్థులు చదువులకే పరిమితం కాకుండా క్రీడలు, ఆటపాటల్లోనూ రాణించాలని సూచించారు.

కట్టయ్య స్ఫూర్తితో ప్రజాసేవ చేస్తాం

నర్సంపేట : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పెండెం కట్టయ్య స్ఫూర్తితో ప్రజాసేవ చేస్తామని టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ తెలిపారు. ఆ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో కట్టయ్య 27వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టయ్య విగ్రహానికి రామానంద్, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రామానంద్ మాట్లాడారు. కట్టయ్య నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజాసేవ చేశారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచారని కొనియాడారు. కట్టయ్య ఆశయాలను కొనసాగిస్తామని చెప్పారు. కట్టయ్య స్ఫూర్తితో పట్టణంలో, నియోజకవర్గంలో అన్ని ఎన్నికల్లోనూ పార్టీ జెండా ఎగరేసే దిశగా పాటుపడతామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, డీసీసీ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్,



కట్టయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, మార్కెట్ డైరెక్టర్లు కొల్లూరి మధుకర్, అయూబ్‌ఖాన్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మాజీ సర్పంచ్ చిలువేరు రజనీభారతి, పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు మేరుగు సాంబయ్య, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మసూద్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, పట్టణ కమిటీ అధికార ప్రతినిధి గుంటి వీరప్రకాశ్ పాల్గొన్నారు.

ఉద్యమకారులను సత్వరమే ఆదుకోవాలి



వర్ధన్నపేట : సమావేశంలో మాట్లాడుతున్న అన్వర్

సాక్షి నెట్‌వర్క్ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన వారిని సత్వరమే ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. వర్ధన్నపేట, రాయపర్తి, నెక్కొండ, సంగెం మండల కేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన సమావేశాల్లో ఫోరం నాయకులు మహ్మద్ అన్వర్, ఎనగందుల శ్యాంసుందర్, కొత్త సంపత్‌రెడ్డి, వేల్పుల యాదగిరి మాట్లాడారు. ఉద్యమకారులు అనేక వ్యయప్రయాసలు, ఒత్తిడులు, బైండోవర్లు, నిర్బంధాలు, కేసులను ఎదుర్కొని పోరాడితేనే రాష్ట్రం సిద్ధించిందని చెప్పారు. ఉద్యమకారులను గత ప్రభుత్వం విస్మరించిన క్రమంలో గత ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పారని తెలిపారు. ఎన్నికలకు ముందుకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 250 గజాల ఇంటి స్థలం, రూ.10 లక్షల ఆర్థికసాయం, నెలకు రూ.25 వేల పెన్షన్, కుటుంబానికి ఆరోగ్యభద్రత కార్డు, బస్, రైలు పాస్‌లు కల్పించాలని డిమాండ్ చేశారు.

స్కాలర్‌షిప్ విడుదల చేయాలి



వర్ధన్నపేట : విద్యార్థులకు బకాయి ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన ఆధ్వర్యంలోని బృందం ఈ మేరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజుకు ఆదివారం వినతిపత్రం అందజేసింది. అనంతరం ప్రశాంత్ మాట్లాడారు. స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఏళ్లుగా బకాయి పెడుతుండడంతో పేద విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపజేయాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో నాయకులు మహేశ్, సాయికిరణ్, అరవింద్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలే ఓంకార్‌కు నిజమైన నివాళి



నర్సంపేట : సెమినార్‌లో మాట్లాడుతున్న గాదగోని రవి

- ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి రవి

నర్సంపేట : ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాడటమే ఎంసీపీఐ(యూ) వ్యవస్థాపకుడు, మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్‌కు నిజమైన నివాళిగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అభివర్ణించారు. ఓంకార్ 16వ వర్ధంతి పక్షోత్సవాల సందర్భంగా పట్టణంలో ఓంకార్ చిత్రపటాలతో ఆదివారం భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అంగడి సెంటర్‌లోని ఓంకార్ విగ్రహానికి రవి, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 'వర్తమాన రాజకీయాలు మార్క్సిజం–అంబేడ్కర్ ఆలోచనా విధానం–మన కర్తవ్యం' అంశంపై పట్టణంలోని ఓంకార్ భవన్ ఆవరణలో పార్టీ డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సెమినార్‌కు రవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఓంకార్‌ను నీతి, నిజాయితీతోపాటు విలువలతో కూడిన రాజకీయాలకు దిక్సూచిగా కీర్తించారు. ఓంకార్ సాగించిన రాజకీయాలు నేటి తరానికి అనుసరణీయమని చెప్పారు. పాలకులు ప్రజాసంక్షేమం ముసుగులో దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు కట్టబెట్టి స్వార్థ రాజకీయాలు, అధికారం కోసం ప్రజల జీవితాలను తాకట్టు పెడుతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. బూర్జువా, భూస్వామ్య, దోపిడీ, మనువాద రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టులు, సామాజిక శక్తులు ఏకమై బలమైన ప్రజాఉద్యమాలను నిర్మించాలని సూచించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోను కుమారస్వామి, ఎన్‌రెడ్డి హంసారెడ్డి, మంద రవి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన చంద్రయ్య, కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

జయరాంతండాలో..

రాయపర్తి : మండలంలోని జయరాంతండా (ఎస్)లో ఓంకార్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఓంకార్ చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు. ప్రజలకు ఓంకార్ అందించిన సేవలను స్మరించారు. కార్యక్రమంలో నాయకులు మంద రవి, సాంబరాజు, లక్‌పతి, కోట్యానాయక్, దేవ్లా, దేవ్‌సింగ్, దేవా తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకూ అండగా ఉంటా

- 'ఎస్ఆర్ఆర్' వ్యవస్థాపకుడు శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి : అన్ని వర్గాలకూ అండగా ఉంటానని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్, ఎస్ఆర్ఆర్ ఇన్‌ఫ్రా సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండలంలోని మైలారంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు ఆదివారం ఆయన రూ.3 లక్షల విరాళం అందించి భూమి పూజ చేసి పనులను ప్రారంభించి మాట్లాడారు. కులాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా ఫౌండేషన్ ముందుకు సాగుతోందని చెప్పారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు తాను ఎళ్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని తెలిపారు. పాపన్న విగ్రహ ఏర్పాటుకు నిర్వాహకులు ముందుకు రాగా రూ.3 లక్షల విరాళం అందించి ప్రోత్సహించినట్లు వివరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, గౌడ సంఘం



పనులను ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

అధ్యక్షుడు కోల కొమురయ్య, నాయకులు లేతాకుల రంగారెడ్డి, మహేందర్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, బైరి యాకన్న, కోల అనిల్, కోల సంపత్, బైరి రమేశ్, జనగాం శ్రీను, యాకయ్య, పట్టాపురం భిక్షపతి, నాగరాజు, మాజీ సర్పంచ్ లేతాకుల సుమతి యాదవరెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగులకు డీఏ పెంపుపై ప్రభుత్వం సమీక్షించాలి

చెన్నారావుపేట : డీఏ పెంపు, చెల్లింపుపై ప్రభుత్వం సమీక్షించాలని డీటీఎఫ్ మండల అధ్యక్షుడు అంగోతు భద్రయ్య కోరారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావశంలో ఆయన మాట్లాడారు. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండగా ప్రభుత్వం కేవలం ఒక డీఏ మాత్రమే విడుదల చేసిందని ఆందోళన వెలిబుచ్చారు. ఎన్నికల సందర్భంగా ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరిస్తోందని చెప్పారు. అన్ని డీఏలు పెంచి ఒకే విడతలో చెల్లించడంతోపాటు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు ఉమాశంకర్, వెంకటేశ్వర్లు, కట్ట స్వామి, కొమురయ్య, రవి, మంజుల రాణి, వీరన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాలుడి అదృశ్యం



వర్ధన్నపేట : మండలంలోని దమ్మన్నపేటకు చెందిన చొప్పరి శ్రీరామ్ (14) అదృశ్యమయ్యాడు. స్థానిక జెడ్పీ సెకండరీ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న శ్రీరామ్ ఈనెల 25న బడికి వెళ్లి మధ్యాహ్నం ఇంటికి వచ్చి భోజనం చేసి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. సాయంత్రం వరకు శ్రీరామ్ తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు బంధుల, స్నేహితుల ఇళ్లలో వెతికారు. అయినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలుడి తండ్రి రాజేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చందర్ తెలిపారు. ఎవరికైనా బాలుడి ఆచూకీ తెలిస్తే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

విద్యుత్ చార్జీల పెంపును విరమించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

నర్సంపేట రూరల్ : విద్యుత్ చార్జీల పెంపు ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ కోరారు. పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యూనిట్‌కు రూ.10 నుంచి రూ.50లకి పెంచే దిశగా ప్రభుత్వం సమాలోచనలు చేస్తోందని తెలిపారు. విద్యుత్ చార్జీలు పెంచితే పేదలు మరింత ఆర్థిక ఇబ్బందుల పాలయ్యే అవకాశం ఉందన్నారు. పేద కుటుంబాలు వేలాది రూపాయల బిల్లు చెల్లించలేరని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో విద్యుత్ చార్జీలు పెంచలేదని గుర్తు చేశారు. విద్యుత్ చార్జీలు పెంచితే ఆందోళనలు తప్పవని స్పష్టం చేశారు. సమావేశంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ ఇన్‌చార్జ్ మోతె జయపాల్‌రెడ్డి, మోతె పద్మనాభరెడ్డి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, కోడారి రవి, కట్ల సుదర్శన్‌రెడ్డి, మోటూరి రవి, కడారి కుమారస్వామి, తాళ్లపల్లి రాంప్రసాద్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

వరి పంటలో క్షేత్ర సందర్శన



రైతులను సత్కరిస్తున్న కంపెనీ ప్రతినిధులు

చెన్నారావుపేట : మండలంలోని అమీనాబాద్‌లో ఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ రీసెర్చ్ విభాగం ఆధ్వర్యంలో జ్యోతి రకం వరి పంటను రైతులు ఆదివారం సందర్శించారు. ఆ సంస్థ ప్రతినిధులు మండలంలోని రమన్నకుంటతండా, పత్తినాయక్‌తండా, శంకరంతండాల పరిధిలో సుమారు 200 మంది రైతులను క్షేత్ర సందర్శనలో అవగాహన కల్పించారు. అలాగే గతేడాది ఎకరానికి 43 బస్తాల దిగుబడి సాధించిన రైతులు నార్లపురం ఐలయ్య, బండి మల్లయ్యలను సత్కరించారు. అనంతరం రైతులు ఐలయ్య, మల్లయ్య మాట్లాడారు. ఈ ఏడాది కూడా తాము జ్యోతి రకం వరి సాగు చేశామన్నారు. కార్యక్రమంలో అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, రుచిత సీడ్స్ అండ్ పెస్టిసైడ్ యజమాని బుర్రి యాదగిరి, కంపెనీ ప్రతినిధి వాసు, బీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి



సంగెం : ఆత్మహత్యకు యత్నించిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని తొట్ల తండాకు చెందిన మూడు మోహన్ (40) ఈనెల 26న గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబీకులు ఆయన్ను వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై సీతారాములు తెలిపారు.

బాధిత కుటుంబానికి 'బీమా' అందజేత

సంగెం : మండల కేంద్రానికి చెందిన మెట్టుపల్లి భాస్కర్ కుంటపల్లిలోని ఏకశిల పురుషుల పొదుపు సంఘం సభ్యుడు కాగా ఆయన ఇటీవల మృతి చెందడంతో బాధిత కుటుంబానికి అధ్యక్షుడు కాగితాల జగన్నాథచారి ఆధ్వర్యంలో రూ.82,245 బీమా డబ్బు కార్యాలయంలో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా జగన్నాథచారి మాట్లాడారు. భాస్కర్ సంఘంలో సభ్యుడు కాగా అతడు మృతి చెందడంతో నామినీగా ఉన్న అతడి తల్లి శాంతమ్మకు అభయనిధి, బీమా మొత్తం కలిపి అందజేసినట్లు



డబ్బు అందజేస్తున్న జగన్నాథచారి, తదితరులు

తెలిపారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు చిర్ర మొగిలి, డైరెక్టర్లు ప్రకాశ్, చంద్రకాంత్, ఇంద్రయ్య, సురేందర్, వీరభద్రయ్య, స్వరాజ్యం, సంపత్, గణకుడు కుమారస్వామి పాల్గొన్నారు.

బకాయిలపై వేధింపులు సరికాదు



నిరసన తెలుపుతున్న మాజీ సర్పంచ్, గ్రామస్తులు

ఖానాపురం : విద్యుత్ బకాయిలపై అధికారులు వేధింపులకు గురి చేయడం సరికాదని అయోధ్యనగర్ మాజీ సర్పంచ్ జర్పుల అశోక్ అన్నారు. మండలంలోని ఆ గ్రామంలో పలువురి విద్యుత్ కనెక్షన్లను అధికారులు తొలగించగా గ్రామస్తులు ఆదివారం పాత బిల్లులు చూపుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు వంద యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ప్రకటించగా అధికారులు అర్హుల నుంచి కుల, ఇతర ధ్రువీకరణ పత్రాలు తీసుకుని ఎక్కువ మొత్తంలో బకాయి ఉన్న వారికి మాత్రమే మాఫీ చేశారని చెప్పారు. తక్కువగా బకాయి ఉన్న అర్హులకు మాఫీ చేయకపోగా పాత బకాయిలు చెల్లించడం లేదంటూ గ్రామస్తులను వేధింపులకు గురి చేస్తూ విద్యుత్ కనెక్షన్లు తొలగిస్తున్నారని తెలిపారు. బిల్లులో కొంత చెల్లించినా గడువు ఇవ్వకుండా కనెక్షన్లు తొలగించడం దారుణమన్నారు. అర్హులకు మాఫీ చేయాలని, కనెక్షన్లు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భూక్య శంకర్, నర్సయ్య, అశోక్, రాంచంద్రు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



వర్ధన్నపేట : మండల కేంద్రానికి చెందిన బరిగెల కొమ్మాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి చైతన్య యూత్ క్లబ్ నాయకులు ఆదివారం రూ.16 వేల సాయం అందజేశారు. తొలుత కొమ్మాలు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సాబిర్ అలీ, రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్, నవీన్, శ్రీనివాస్, గణేశ్, ఖాజా, రాము, మచ్చ కుమారస్వామి, నాగెల్లి రవీందర్, దొమ్మటి మల్లన్న, కొండేటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

పాత ముగ్దుంపురంలో..

చెన్నారావుపేట : మండలంలోని పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన మహ్మద్ సుల్తానా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి స్థానిక మాజీ ఉపసర్పంచ్ ననుమాస కరుణాకర్, నవజ్యోతి యూత్ అధ్యక్షుడు గద్దల ప్రశాంత్ ఆదివారం రూ.7,500 సాయం అందజేశారు. తొలుత సుల్తానా చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సుంకరి రాజు, అరకాల పోసేశ్, మంచిక సదయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో..

సంగెం : మండల కేంద్రానికి చెందిన గుండేటి మహేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి దాతలు ఆదివారం రూ.9,832 సాయం అందజేశారు. తొలుత మహేందర్ చిత్రపటానికి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మెట్టుపల్లి రమేశ్, ఆగపాటి రాజు, మునుకుంట్ల మోహన్, అప్పె నాగార్జున శర్మ, కుమారస్వామి, డాక్టర్ సురేశ్, పులి రాజశేఖర్, బొజ్జ సురేశ్, నర్సయ్య, కొమ్మాలు, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పరామర్శ



రాయపర్తి : మండలంలోని సూర్యతండాకు చెందిన హపావత్ పంతులునాయక్, మైలారం గ్రామానికి చెందిన మహబూబ్ పాషా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకుంటుండగా వారిని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదివారం పరామర్శించారు. వైద్యులు మెరుగైన వైద్యం అందించేలా మాట్లాడతానని చెప్పారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమాల్లో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, సోమనాథ ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణమాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.